## ధరణితోనే ధీమాగా ఉన్నం..



ఖిలావరంగల్, నవంబర్ 21: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి పెద్దపీట వేశారు. బీఆర్ఎస్ సర్కారు తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల ధీమాగా ఉన్నం. కాంగ్రెస్ హయాంలో భూములు ఎప్పుడు ఎవరి పేరు మీదకు మారుతాయో తెలియని పరిస్థితి ఉండేది. ఏడాదికోసారి రికార్డులు చూసుకునేటోళ్లం. ధరణికి ముందు భూ పంచాయితీలు ఎక్కువ. ఇప్పుడు ధరణితో ఎలాంటి సమస్యల్లేవు. కబ్జా కాలం లేదు. పోర్టల్‌లో ఎప్పుడైన చూసుకోవచ్చు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో తీసుకొచ్చిన ధరణి రైతుల పాలిట వరం. కాంగ్రెస్ పార్టీ వస్తే భూమాత అనే సైట్‌ను తీసుకువస్తరట. అది భూమాత కాదు.. భూమాయ అవుతది.

**- చందర్, రైతు, వరంగల్ తూర్పు కోట**

## 3 గంటల కరెంట్‌తో పనులు జరుగవ్



చెన్నారావుపేట: మూడు గంటల కరెంట్‌తో వ్యవసాయ పనులు చేయడం కష్టం. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 3 గంటల కరెంట్‌తోనే వ్యవసాయం చేయొచ్చని అంటుండు. అది ఎట్ల సాధ్యమైతది. గత ప్రభుత్వాల పాలనలో అర్ధరాత్రి 12 గంటలకు ఇంటి కాడ భార్యాపిల్లలను విడిచిపెట్టి పొలాల కాడ పడుకొని కరెంట్ ఎప్పుడొస్తుందా, బోర్లు ఎప్పుడేయాలే అని ఎదుచూసేటోళ్లం. కేసీఆర్ సీఎం అయ్యాక రైతుల కోసం చాలా కష్టపడుతున్నాడు. సారు రైతుల గురించి మంచిగ ఆలోచించి 24 గంటల కరెంట్ ఇస్తున్నాడు. ఇప్పుడు కరెంట్ పోవుడే తెల్వదు. మాకున్న వ్యవసాయానికి నీళ్లు కావాలంటే మూడు గంటల కరెంట్ ఇస్తే ఎలా సరిపోతుంది. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి మోసపోం.

**- ఈశ్వరమ్మ, మహిళా రైతు, చెన్నారావుపేట**



# గులాబీ జెండా ఎగురవేయాలి

- సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం కేసీఆర్
- నన్నపునేనిని గెలిపించి ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పాలి
- బీఆర్ఎస్‌కు మరోసారి పట్టం కట్టాలి
- శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్

కరీమాబాద్, నవంబర్ 21: సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ పిలుపునిచ్చారు. 41వ డివిజన్‌లో సోమవారం రాత్రి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండా ప్రకాశ్ మాట్లాడుతూ పేదల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అభివృద్ధి కొనసాగాలన్నా.. సంక్షేమ పథకాలు అందాలన్నా మరోమారు కేసీఆర్ సీఎం కావాలన్నారు. తూర్పులో నన్నపునేనిని గెలిపించి ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పాలని కోరారు. ప్రజలకు అండగా ఉంటున్న బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలన్నారు. ప్రచారంలో భాగంగా మహిళలు బతుకమ్మలు, బోనాలు, మంగళహారతులతో వారికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పోశాల పద్మ, నాయకులు మసూద్, పోశాల స్వామి, ఎంఏ జబ్బార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### కారు గుర్తు స్కానర్ ఆవిష్కరణ



చాయ్ చేస్తున్న ఎమ్మెల్యే నన్నపునేని

గిర్మాజీపేట: నన్నపునేని గెలుపు కోరుతూ వినూత్నంగా బీఆర్ఎస్ నేత గందె నవీన్ రూపొందించిన కారు గుర్తుకు ఓటు వేయాలనే స్కానర్‌ను ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ మంగళవారం ఆవిష్కరించారు. అలాగే, 25వ డివిజన్‌లోని నిజాంపుర కాలనీలో శివసంజీవని ఆంజనేయస్వామి ఆలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ గెలుపును కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తుమికి రమేశ్‌బాబు, జెట్టి రాజ్‌కుమార్, కర్నె నరేశ్, జన్ను అనిల్, జంగేటి సుకన్య, ఎం కృష్ణంరాజు, జన్ను కరుణాకర్, జన్ను రవి, ఎండీ ఫర్వీన్, ఎండీ నాయజ్ పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమ ప్రభుత్వానికే పట్టం కట్టాలి

ప్రజా సంక్షేమ ప్రభుత్వానికే పట్టం కట్టాలని ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. 42వ డివిజన్‌లోని వివిధ పార్టీల నుంచి గొల్లపెల్లి రాజు ఆధ్వర్యంలో 40 మంది శివనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్‌లో చేరారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న నరేందర్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేస్తామని బీఆర్ఎస్‌లో చేరిన వారు అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్, ఎన్నికల ఇన్‌చార్జి కొంతం తారామోహన్, బీఆర్ఎస్ నాయకుడు పరమేశ్వర్ పాల్గొన్నారు.



బండా ప్రకాశ్, ఎమ్మెల్యే నన్నపునేనికి బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

### అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

వరంగల్‌చౌరస్తా: వరంగల్ తూర్పులో జరిగిన అభివృద్ధిని చూసి తనను మరోసారి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. సోమవారం రాత్రి 36వ డివిజన్ పరిధిలో పుప్పాలగుట్ట ఎండీ అబ్జల్ బోలేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్మీ షరీఫ్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్‌తో కలిసి డివిజన్‌లో పర్యటించారు. వరంగల్‌కు తెలంగాణ ప్రభుత్వం అందించిన ప్రత్యేక నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సంక్షేమ సర్కారు మరోసారి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వేల్పుగొండ యాకయ్య, నాయకులు మర్రి శ్రీనివాస్, సుల్తాన్, శబ్బు, షమీనా, సునీత, లత, శోభారాణి, ధర్మిల్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పాలకులను నమ్మొద్దు

పోచమ్మమైదాన్: ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ పాలకులను నమ్మి మోస పోవద్దని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న సీఎం కేసీఆర్‌ను మరవద్దని నన్నపునేని నరేందర్ అన్నారు. 22వ డివిజన్‌లో ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డివిజన్ అధ్యక్షుడు మావరపు విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి, ఎమ్మెల్యే వెంట తిరిగారు. కోలాటాలు, డప్పుచప్పుళ్ల మధ్య పోచమ్మమైదాన్ జంక్షన్ నుంచి పలు కాలనీలు తిరుగుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నన్నపునేని మాట్లాడుతూ తాను లోకల్ అని, అండర్ బ్రిడ్జి దగ్గరే ఉంటానన్నారు. ఏ ఆపద వచ్చినా నిమిషాల్లో మా ఇంటి వద్ద వాలుతానని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు వంచనగిరి, వర్ధన్నపేట నుంచి వచ్చారని, ఎన్నికలు కాగానే మళ్లీ పారిపోతారని విమర్శించారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శివ, చుంచు మల్లేశ్, మహ్మద్ ఇంతియాజ్, బండారి రమేశ్ గౌడ్, జన్ను ప్రమోద్, సుధాకర్, జన్ను ఏషబు రాజు, జూపాక సురేశ్, చిన్న కుమార్, పురుషోత్తం, రాము, మహేశ్, పావని, వంశీ, సన్నీ, యాసిన్, యాకూబ్, ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

### చాయ్ చేసిన ఎమ్మెల్యే నరేందర్

బీఆర్ఎస్ వరంగల్ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కొత్తవాడలోని తోట మైదానంలో వాకర్స్‌తో కలిసి వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా కొత్తవాడలోని ఓ హోటల్‌లో చాయ్ చేశారు. సరదాగా వారితో ముచ్చటిస్తూ టీ తాగారు. అలాగే, కూరగాయల దుకాణం వద్దకు వెళ్లి సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, ఎన్నికల ఇన్‌చార్జి మావురపు విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణ, రాజ్‌కిశోర్, శ్రీనివాస్, శివ, సతీశ్, వెంకటేశ్వర్లు, అశోక్, సునీల్, హరికృష్ణ, వెంకటేశ్ పాల్గొన్నారు.



వరంగల్‌చౌరస్తా: ప్రార్థనలు చేస్తున్న నన్నపునేని

## అభివృద్ధిని చూసి ఆదరించండి..

కాశీబుగ్గ, నవంబర్ 21: వచ్చే ఎన్నికల్లో వరంగల్ తూర్పుతోపాటు 18వ డివిజన్‌లో చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ అన్నారు. మంగళవారం రాత్రి 18వ డివిజన్‌లోని క్రిస్టియన్‌కాలనీతోపాటు పలు ప్రాంతాల్లో నన్నపునేని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బండా ప్రకాశ్ మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతాన్ని ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేశారని, నరేందర్ ఆధ్వర్యంలోనే పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్ పాల్గొన్నారు.

## బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

కాశీబుగ్గ, నవంబర్ 21: గ్రేటర్ వరంగల్‌లోని 20వ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు కొడారి రవి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కాశీబుగ్గలో మాజీ కార్పొరేటర్ బయ్యాస్వామి ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రవి పార్టీలో చేరడంతో 20వ డివిజన్ గులాబీమయమైందని బయ్యాస్వామి అన్నారు. నన్నపునేనిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం చేశారు.



కడారి రవికి గులాబీ కండువా కప్పుతున్న బయ్యాస్వామి

## సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం

గిర్మాజీపేట, నవంబర్ 21: సీఎం కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నాయని, వారి సంక్షేమమే బీఆర్ఎస్ సర్కారు ధ్యేయమని ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. మంగళవారం 33వ డివిజన్ రాజశ్రీగార్డెన్‌లో నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో నరేందర్ పాల్గొన్నారు. కారుగుర్తుకు ఓటు వేస్తామని నాయీ బ్రాహ్మణులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఎలకంటి సతీష్, ప్రధాన కార్యదర్శి మేడిపల్లి దశరథం, కోశాధికారి సింగారపు రమేశ్, ఉపాధ్యక్షులు యనగందుల వేణు, సముద్రాల సహదేవుడు, మామిడాల బాలు, కరుణాకర్, సాంబమూర్తి, వేణు, నాగరాజు, శ్రీనివాస్, దర్శన్, నవీన్, భాస్కర్, పూర్ణరాజు, అశోక్, రవీందర్, రాజు, రమేశ్, రాజేందర్ పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు



శ్రీహరిని ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్

## సొంత గూటికి 'రాజనాల'

గిర్మాజీపేట, నవంబర్ 21: రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు హైదరాబాద్ ప్రగతిభవన్‌లో రాజనాల శ్రీహరి మంగళవారం తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దొనెపూడి రమేశ్‌బాబు, సమన్వయకర్త ఈగ మల్లేశం, నాయకులు తోట హరీశ్, అభిలాష్, మాగంటి శివకుమార్ పాల్గొన్నారు.

### 'తూర్పు'లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం

కరీమాబాద్: వరంగల్ తూర్పు నియోజవకర్గంలో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని బీఆర్ఎస్ నాయకుడు రాజనాల శ్రీహరి అన్నారు. ఫోర్టురోడ్డులోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్ తూర్పు అభ్యర్థి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో మసూద్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

కరీమాబాద్, నవంబర్ 21: పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండడంతో వరంగల్ తూర్పు గులాబీమయమైంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని కార్పొరేటర్లు పల్లం పద్మ, సిద్దం రాజు, పోశాల పద్మ, గుండు చందన ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి నన్నపునేనిని గెలిపించాలని కోరారు. రంగశాయిపేటలో ఎమ్మెల్యే సతీమణి వాణి రంగశాయిపేటలో ప్రచారం నిర్వహించారు.



రంగశాయిపేటలో పూరీ కాలుస్తున్న వాణి